క్రీడలతో నాయకత్వ లక్షణాలు

క్రీడాకారుల దుస్తులను ఆవిష్కరిస్తున్న ఎస్సై కుర్మయ్య

మక్తల్, జనవరి 13: యువ కులు క్రీడలు ఆడడంతోనే నాయకత్వ లక్షణాలను పెంపొం ిచుకునే అవకాశం పుష్కలంగా ఉంటుందని నర్వ ఎస్సై కుర్మయ్య అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరిం చుకొని నర్వ మండలంలోని పాతర్చేడ్‌లో గ్రామ యువ కులు ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీని ప్రారంభోత్సవానికి సోమవారం ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుదేశించి మాట్లాడుతూ.. నేటి సమాజంలో క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు మాన సిక ఉల్లాసం పెంపొం దుతుందని సూచించారు. యువ కులు, విద్యార్థులు చిన్నతనం నుంచి క్రీడలపై మక్కువ చూపాలని, క్రీడలతో భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అనంతరం క్రీడా దుస్తులను ఎస్సై ఆవిష్కరించారు. కార్యక్రమంలో యువకులు మహేశ్, కర్ణాకర్ రెడ్డి, రాజుగౌడ్, గ్రామ పెద్దలు, విద్యార్థులు క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

అప్పంపల్లిలో ప్రీమియర్ లీగ్ ప్రారంభం

క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న యువకులు

మరికల్, జనవరి 13: క్రీడలతో మాన సిక ోల్లాసం తోపాటు స్నేహబంధాలు పెరుగుతాయని అప్పంపల్లి ప్రీమియర్ లీగ్ సభ్యులు పేర్కొన్నారు. సంక్రాంతిని పురస్కరిం చుకొని సోమవారం గ్రామంలో అప్పంపల్లి ప్రీమియర్ లీగ్ పోటీలను నిర్వ హించారు. ముడు రోజులపాటు ఈ క్రికెట్ పోటీలను నిర్వహిం చడం జరు గుతుందని, మొత్తం 8 టీంలు పోటీల్లో పాల్గొం టాయన్నారు. మొదటి బహుమతి ఆదిత్య బుక్‌సెం టర్ నిర్వాహకులు తిరుపతయ్య, రెండో బహుమతి శివాజీ యూత్ క్లబ్ సభ్యులు అంద జేస్తారని తెలిపారు. కార్య క్రమంలో బాలవర్ధన్‌రెడ్డి, హరీశ్‌కుమార్‌రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, గంగాధర్, శ్రీనివా సరెడ్డి, శశివర్ధన్, మురళీధర్, నరేందర్, మహిపాల్, నరేశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహపూర్వక వాతావరణం

బాలానగర్, జనవరి 13: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వ హించే క్రీడలతో గ్రామాలు.. క్రీడాకారుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందని ఎస్సై తిరుపాజీ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం బాలానగర్ మండలకేంద్రంతోపాటు మండలంలోని గౌతా పూర్, శేరి గూడలో నిర్వ హించిన మండల స్థాయి క్రికెట్ పోటీలను ఎస్సై ప్రారం భిం చారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడలతో శారీరక పటుత్వంతో పాటు, చక్కని ఆరోగ్యం లభిస్తుందన్నారు. క్రీడల్లో గెలుపో టములు సహజమైనవని, క్రీడాకారులు గొడవలకు పోకుండా క్రీడా స్ఫూర్తితో ఆటల్లో పాల్గొనాలని సూచించారు.

వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన

కృష్ణ, జనవరి 13: కృష్ణ బార్డర్ చెక్ పోస్టు వద్ద ఏఎంవీఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం వాహన దారులకు రోడ్డుభద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై పోస్టర్లు ఆవిష్కరిం చారు. అనంతరం మాట్లాడుతూ.. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్నవారు వారు మాత్రమే వాహనాలు నడపాలని, విధిగా హెల్మెట్ ధరించాలని సూచిం చారు. కార్లు నడిపే వారు సీటుబెల్టు విధిగా పెట్టుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడపకూడదని తెలియజేశారు. కార్య క్రమంలో సిబ్బంది డైవర్లు తదితరులు పాల్గొన్నారు.

యువకుల శ్రమదానం

మరికల్, జనవరి 13: మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బస్‌స్టాండ్ వద్ద శ్రమదానం నిర్వహిం చారు. ఈ సందర్భంగా యువక మండలి అధ్యక్షుడు శ్రీకాం త్ రెడ్డి మట్లాడుతూ.. వివేకానంద జయంతిని పురస్కరించుకొని యువజన వారోత్సవాల్లో భాగంగా వారంపాటు వివిధ కార్య క్రమాలను నిర్వహి స్తాయని తెలిపారు. సోమవారం కార్యక్రమంలో రోడ్లపై చెత్తాచెదారాన్ని తొలగిం చినట్లు తెలిపారు. యువకులు, అఖిలపక్ష నాయ కులు పాల్గొన్నారు.

వీధినాటకం ప్రదర్శన

జడ్చర్ల, జనవరి 13: మండలంలోని బూర్గుపల్లిలో ఆదివారం రాత్రి చిరుతల కనకతార వీధినాటకం ప్రదర్శిం చారు. గ్రామానికి చెందిన శ్రీకృష్ణ కళా మండలి అధ్యక్షుడు గోరంట్ల మల్లేశ్, నాటిక పంతులు రఘురాములు ఆధ్వర్యంలో నాటికను ప్రదర్శించారు. కళలను ప్రజలు మరి చిపో కూడదనే ఆకాం క్షతోనే వీధినా టికను ప్రదర్శించినట్లు బూర్గుపల్లి కృష్ణయాదవ్ తెలిపారు. ఈ నాటికను తిలకిం చడానికి గ్రామస్తులు అధికసం ఖ్యలో పాల్గొన్నారు. నాటికను ఆదివారం రాత్రి 8గం టల నుంచి సోమవారం దయం 6గం టల వరకు ప్రదర్శించారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Pakirappolla Ravi S/o Ramulu, age 36 years, Occ: Business, R/o H.No.1-23, Yelsanpally Village, Damargidda Mandal Narayanapet Dist., **Applicant/ Borrower/ Prop. Holder** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential House bearing No.4-4/33 admeasuring 86.00 Sq.yrds., situated at Yelsanpally Village,Damargidda Mandal, Narayanapet. Dist.,which is bounded as under: **East:** Road, **West:** House Of Manikyappa, **North:** House Of Manikyappa, **South:** House Of Anjilamma.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

భోగ భాగ్యాల భోగి

- ఘనంగా సంక్రాంతి వేడుకలు
- ఇండ్ల ముందు దిద్దిన రంగవల్లులు
- పతంగులను ఎగరవేసిన చిన్నారులు

పతంగులు కొనుగోలు చేస్తున్న చిన్నారులు

నారాయణపేటలో ముగ్గు వేస్తున్న మహిళ

నారాయణపేటలో ముగ్గు వేస్తున్న యువతి

మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలో ముగ్గు వేస్తున్న మహిళలు

దేవరకద్ర, జనవరి 13: మండల కేంద్రం తోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. భోగి పండుగను పురస్కరించుకొని ఉదయం నుంచే ఇంటి ముందు వివిధ రకాల ముగ్గులు వేశారు. అదేవిధంగా ముగ్గులపై గొబ్బెమ్మలను పేర్చి వేడుకలను జరు పుకొన్నారు. గ్రామాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లినవారు సంక్రాంతి పండుగకు సొంత గ్రామాలకు రావడంతో ప్రతిఇల్లు సంద డిగా కని పిస్తున్నది.

జడ్చర్ల మండలంలో..

జడ్చర్ల, జనవరి 13: మండలంతోపాటు మున్సిపాలిటీలో ప్రజలు సంక్రాంతి పండగ సందర్భంగా సోమవారం మొద టిరోజు భోగి పండగను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు తెల్లవారుజామునే లేచి భోగిమంటల్లో పాతవస్తువులను వేశారు. భోగిపండగ రోజున చిన్నపిల్లలపై రేగిపండ్లను పోశారు. ఇండ్ల ముందు ముగ్గులు వేసి వాటిని వివిధ రంగులతో తీర్చిదిద్దారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని ఆయో ధ్యనగర్‌లోని ఎన్ఎన్ నేచర్ సిటీలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ కుటుంబ సభ్యులతో కలసి భోగిపండగను జరుపుకొన్నారు. గంగిరెద్దుకు పూజలు చేసి హార తిుట్టి పూజించారు. మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలు సుఖసం తోషాలతో అష్టైశ్వర్యాలతో విరా జిల్లాలని కోరారు. ప్రజలందరికీ ప్రత్యేకంగా సంక్రాంతి శుభాకాం క్షలు తెలిపారు.

ముగ్గులు, క్రికెట్ పోటీలు

ఊట్కూర్, జనవరి13: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో సోమవారం భోగి వేడుకలను ఘనంగా నిర్వ హిం చారు. స్థానిక గోశాల హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహి ళలకు ముగ్గుల పోటీలు నిర్వ హించి బహుమతులను అంద జేశారు. ఈ సందర్భం గా మహి ళల పోటీలో ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. పెద్దపార్లలో పీవోడబ్ల్యూ, పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వ హించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మి, మాజీ జెడ్పీటీసీ మణె మ్మ, సూర్య ప్రకాశ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, జనార్దన్‌రె డ్డి, భీంరాజ్, రాములు, రమాదేవి, భ్రమరాంబ పాల్గొన్నారు.

నారాయణపేట మండలంలో..

నారాయణపేటరూరల్, జనవరి 13: పేట మండలంలోని జాజా పూర్, సింగారం,అప్పక్‌పల్లి, కోటకొండ, కొల్లంపల్లితో పాటు తదితర గ్రామాల్లో సోమవారం భోగి పండుగను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మహి ళలు ఇంటి ముంగిట్లో రంగురం గు ముగ్గులు వేశారు. గొబ్బెమ్మలను ఉంచి వివిధ రకాల ధాన్యాలు వేసి పూజలు చేశారు.

మక్తల్ మండలంలో..

మక్తల్, జనవరి 13: భోగి పండుగను సోమవారం మక్తల్ మండలవ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. వేకువజామునే ఆడపడుచులు వాకిళ్లను శుభ్రం చేసుకుని రంగురం గు రంగవల్లులను వేసి భోగిమంట వేసి సంక్రాంతి పండుగను ఇంటిల్లిపా దుతో కనులపండుగగా జరు పుకొన్నారు. సంక్రాంతి పండుగలో మూడు రోజుల్లో మొదటి రోజైన సోమవారం రొట్టెలు, చేసుకొని పండగను కనుల పండుగగా నిర్వ హించుకున్నారు.

ఊరురా సంక్రాంతి సంబరాలు

భూత్పూర్, జనవరి13: సంక్రాంతి సంబరాలు గ్రామాల్లో ఘనంగా ప్రారంభమ య్యాయి. సోమవారం సంక్రాంతి పండుగలో మొదటి రోజైన భోగి పండుగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మహి ళలు ముగుల కోసం వివిధ రకాల కలర్లు, పిల్లలు గాలిపటాలను కొను గోలు చేశారు.

నవాబ్‌పేట మండలంలో..

నవాబ్‌పేట, జనవరి13: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు సంక్రాంతి భోగి పండుగను సోమవారం ఘనంగా జరు పుకొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు తమ ఇండ్ల ముందు రంగురం గు ముగ్గులు తీర్చిదిద్ది, గొబ్బెమ్మలు ఏర్పాటు చేశారు. పండగ సందర్భంగా గ్రామాలన్నీ సంద డిగా మారాయి. పట్టణాల్లో స్థిరపడ్డ వారు సొంత ఊళ్లకు రావడంతో సందడి నెల కొంది.

దేవరకద్ర: ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళలు

భూత్పూర్ చౌరస్తాలో వివిధ రకాల రంగుల దుకాణాలు

జడ్చర్లలో గంగిరెద్దుకు పూజలు చేస్తున మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

ఊట్కూర్‌లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

నారాయణపేటలో జిల్లా కేంద్రంలో ముగ్గు వేస్తున్న మహిళ

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రంగులు కొనుగోలు చేస్తున్న మహిళలు

నారాయణపేటలో ముగ్గు వేస్తున్న చిన్నారులు

సంగెంబండలో ముగ్గులు వేస్తున్న మహిళలు

నారాయణపేట జిల్లా కేంద్రంలో ముగ్గు వేస్తున్న మహిళలు

నారాయణపేట ముగ్గు వేస్తున్న మహిళలు

ఊట్కూర్‌లో ఇంటిముందు ముగ్గు వేస్తున్న మహిళ

ఊట్కూర్‌లో చిన్నారులపై రేగిపండ్లు వేస్తున్న మహిళలు

సెలవు దినంగా ప్రకటించాలి

నవాబ్‌పేట, జనవరి 13: గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ జయంతిని సెలవు దినంగా ప్రక టించి, ఉత్సవాల నిర్వ హణకు నిధులు కేటాయించాలని గిరిజన యువనాయ కులు సంతో ష్‌నాయక్, శ్రీనూనాయక్, నరేందర్‌నాయక్, ప్రేమ్‌కుమార్‌నాయక్ కోరారు. మండల కేంద్రంలోని బంజారా భవ న్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఫిబ్రవరి 15వ తేదీన నిర్వహించే జయం తి అధికారికంగా నిర్వహిం చాలని, నిర్వ హణకు నిధులు కేటాయించాలని వారు కోరారు. ప్రతి మండల కేంద్రంలో సేవాలాల్, మరెమ్మ యాడి ఆల యాలను నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో నాయ కులు చందునాయక్, వినోద్‌హమారాజ్, రవిఉ న్నారు.

ఘనంగా మెల్విన్ జోన్స్ జయంతి

మహబూ బ్‌నగర్ అర్బన్, జనవరి 13: జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయం ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలమూర్, సుప్రభాత్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం లయన్స్ క్లబ్ ఇంటర్నే షనల్ ఫౌండర్ మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలను నిర్వహిం చారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివా ళులర్పిం చారు. అనంతరం అన్న దాన కార్య క్రమం చేశారు. మెల్విన్ జోన్స్ చేసిన సేవలను నిర్వాహకులు కొనియా డారు. కార్యక్రమంలో ఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ శశికాంత్, చైర్మన్ ఆశో క్‌కుమార్, క్లబ్ అధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి సుదర్శన్‌యాదవ్, రాఘవ, గోవర్ధన్, రుద్రో జీవు, రత్నం, పాండురంగం పాల్గొన్నారు.

మెల్విన్ జోన్స్‌కు ఘన నివాళి

ఊట్కూర్, జనవరి 13: లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఊట్కూర్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూజలు నిర్వ హించి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యప్రకా శ్‌రెడ్డి, సభ్యులు వసంత్, రమేశ్‌బాబు, అనిల్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల రెండో మహాసభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

మక్తల్, జనవరి 13: రాష్ట్రంలోని మున్సిపల్, కార్పొరేషన్‌లో విధులు నిర్వ హిస్తున్న కార్మికుల హక్కులు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన మున్సిపల్ కార్మికుల రాష్ట్ర రెండో మహాసభ వాల్‌స్టర్‌ను మక్తల్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 17కా ర్పొరేషన్లు, 129 మున్సిపాలిటీల్లో 60వేల మంది కార్మికులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిన విధులు నిర్వ హిస్తున్నారన్నారు. నగరాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజలను ఆరోగ్యవంతులుగా చేస్తున్న టువంటి కార్మికులను క్రమబద్ధీకరిం చకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టేందుకు ఈనెల 19న మహబూబాబాద్‌లో నిర్వహించే తెలంగాణ మున్సిపల్ కార్మికుల రెండో మహాసభను జయప్రదం చేయాలని సూచించారు. కార్పొరేషన్, మున్సిప ల్లో విధులు నిర్వ హిస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాల్సి ఉండగా.. కేవలం రూ.15,600 మాత్రమే ఇచ్చి చేతులు దులు పుకొం టున్న ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు ప్రతి కార్మికుడు కదలిరావాలని సూచించారు. రేవం త్‌రెడ్డి సర్కార్ మే డే సందర్భంగా కార్మికులకు కేటాయిం చిన రూ.వెయ్యి వెంటనే విడుదల చేసి కార్మికుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించే వరకు కార్మికుల పక్షాన పోరా టాలు చేస్తూనే ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ నాయకులు రాములు, రాజు, అశోక్, కృష్ణయ్య, రవి, నరేందర్, ఆకాశ్, బండారి బాలు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

మందజగ్నాథం మృతికి సంతాపం

జడ్చర్ల, జనవరి 13: నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. మందజగన్నాథం మృతిపట్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సాను భూతిని తెలియ జేశారు. మాజీ ఎంపీ జగన్నాథం పాలమూరు రాజకీయాల్లో తన డైనముద్ర వేశారన్నారు. నాలుగుసార్లు ఎంపీగా పాలమూరు అభివృద్ధిలో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేటరూరల్, జనవరి 13: ప్రయా ణికులు ప్రయా ణాలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని పేట ఏఎస్సై ఆంజ నేయులు పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా దొంగతనాలు జరిగే అవకాశాలు ఉన్నందున కొత్త బస్టాండ్‌లో ప్రయా ణికులు, అనుమానా స్పదులను ఫింగర్ ప్రింట్ డివైస్‌తో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు సెల్‌ఫోన్లు, బ్యాగులు, విలు వైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని ప్రయా ణికులకు సూచించారు. ఎవరైనా కొత్త వ్యక్తులు తిను బండరాలు ఇస్తే వాటిని తినరాదన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

కృష్ణ, జనవరి 13: మండలంలోని గుడెబల్లూర్ నుంచి హిందుపూర్ వైపు వెళ్తున్న ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు. కర్ణాటకలోని యాద్గిర్‌కు చెందిన డ్రైవర్, యాజమాని రాము రాథోడ్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తర లిస్తున్న టిప్పర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తర లిం చారు. ఎస్సై నవీద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ **I, PUCHALA PRATHAP REDDY** S/o **PUCHALA CHINA REDDY,** R/o H.No: 1-3/1, Mahammadabad, Wanaparthy Dist. Telangana., hereby State that my name was recorded in My Passport **No. B88033193** as POCHALLA PRATHAP REDDY S/o CHINNA REDDY POCHALLA. My actual and correct name is **PUCHALA PRATHAP REDDY** S/o **PUCHALA CHINNA REDDY.**
NT-MBNR

CHANGE OF NAME

★ **I, GUNDLA LAXMA REDDY** S/o **GUNDLA GAL REDDY,** R/o H.No: 39-19, Bandar Nagar, Wanaparthy Town and Dist. Telangana., hereby state that my name was recorded in my Passport **No.A8489920** as GUNDLA LAXMI REDDY. My actual and correct name is **GUNDLA LAXMA REDDY** S/o **GUNDLA GAL REDDY.**
NT-MBNR

CHANGE OF NAME

★ **I, Gundla Radha W/o Gundla Laxma Reddy,** R/o H.No: 39-19, Bandar Nagar, Wanaparthy Town and Dist.Telangana., hereby state that I have changed My name from **Gundla Radha Rani to Gundla Radha.**
NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748